# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేదీ : 22 నవంబర్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఆయుష్ పారామెడికల్ ఉద్యోగుల సమస్య పరిష్కారం కొరకు ఆర్థిక శాఖలో గత 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఫైల్ క్లియర్ చేసే విషయం గురించి...**

**ఆర్యా!**

రాష్ట్రంలో పి.హెచ్.సి/సి.హెచ్.సి.లలో నేషనల్ హెల్త్ మిషన్ పథకం క్రింద జి.వో.నెం.73 మరియు 1774 ప్రకారం 2008 మరియు 2009 సంవత్సరములలో రెండు విడతలగా డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వ హయాంలో 982 ఆయుష్ వైద్యశాలలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన ఆయుష్ డిస్పెన్సరీలు గత టిడిపి ప్రభుత్వ హయాం (2017)లో మూతపడినవి. మూతపడ్డ 456 డిస్పెన్సరీలలో ఆయుష్ వైద్యులను నియమించి తద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు దీర్ఘకాలిక రోగాలకు ముఖ్యంగా కరోనా, స్వైన్‌ఫ్లూ, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి ప్రాణాంతక వాధి నివారణకు చర్యలు చేపట్టాలి. ముందస్తుగా అవసరమైన భారతీయ సాంప్రదాయ ఆయుర్వేద, హోమియో, యోగా, నేచరోపతి, వైద్యాన్ని రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, రోడ్డునపడ్డ 700 మంది ఆయుష్ పారామెడికల్ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాం.

పై సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా న్యాయం జరగలేదు. ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్రంలో ఆయుష్ ఉద్యోగుల గురించి మీ దృష్టికి తీసుకురావడం జరిగినది. మీరు ఫైలు క్లియర్ చేయమని సంబంధించిన అధికారులకు ఆదేశాలు ఇచ్చియున్నారని తెలిసింది. 16 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు పరిష్కారం కాలేదు. ఆర్థిక శాఖలో గత 9 నెలలుగా పెండింగ్‌లో వున్నది (ఫైల్ నెం.1116736). ఆలస్యం అవుతున్నందున కొందరికి ఏ ఉద్యోగానికి అర్హత లేకుండా పోయింది. కావున ఆయుష్ పారామెడికల్ ఉద్యోగుల సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి